ప్రజాశక్తి
తూర్పుగోదావరి
సోమవారం
ఏప్రిల్ - 23
2018
పేజీలు 12



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి గంటా

# ఎంసెట్ ప్రవేశ పరీక్షలు ప్రారంభం

**సెట్ కోడ్ విడుదల చేసిన మంత్రి గంటా**

**25 వరకు పరీక్షలు**

**2 లక్షల 75 వేల 995 మంది దరఖాస్తు**

**137 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు**

**మే 3న ఫలితాలు**

ప్రజాశక్తి - కాకినాడ సిటీ

కాకినాడ జెఎన్‌టియులో 25 వరకు జరుగనున్న ఎంసెట్ ప్రవేశపరీక్షలు ఆదివారం ప్రారంభమయ్యాయి. ఇంజినీరింగ్ విభాగానికి 1,99,309 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా, అగ్రికల్చర్, మెడికల్ విభాగాలకు సంబంధించి 76,686 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. మొత్తంగా ఎపి ఎంసెట్‌కు 2,75,995 మంది దరఖాస్తు చేశారన్నారు. ఇంజినీరింగ్ విభాగానికి సంబంధించి మొదటిరోజు ఉదయం 32,772 మందికిగానూ, 31,157 మంది మాత్రమే హాజరయ్యారు. 1,615 మంది గైర్హాజరయ్యారు. అలాగే మధ్యాహ్నం నిర్వహించిన పరీక్షకు 32,762 మందికిగానూ 31,117 మంది మాత్రమే హాజరయ్యారు. 1,645మంది గైర్హాజరయ్యారు. మొదటిరోజు ఎంసెట్ ప్రవేశ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని, ఎలాంటి ఆటంకాలు లేకుండా విజయవంతంగా నిర్వహించామని కన్వీనర్ ప్రొఫెసర్ సిహెచ్.సాయిబాబు తెలిపారు. ఈకార్యక్రమంలో రెక్టార్ ప్రొఫెసర్ కె.పూర్ణానందం, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి.వి.సుబ్బారావు, డైరెక్టర్‌లు, యుసిఇకె ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జివిఆర్ ప్రసాదరాజు, కన్వీనర్ శివనాగరాజు, కో- ఆర్డినేటర్‌లు మూర్తి, బాలకృష్ణ, ప్రోగ్రాం డైరెక్టర్లు విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

**సెట్ కోడ్ విడుదల చేసిన మంత్రి గంటా**

ఎపి ఎంసెట్ ప్రవేశ పరీక్షకు ఖరారైన షెడ్యూల్ విడుదలైంది. ఎపితోపాటు తెలంగాణాలోని హైదరాబాద్‌లో జరిగే ఈ పరీక్షలు పగడ్బందీగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తిచేసినట్లు విద్యాశాఖమంత్రి గంటా శ్రీనివాసరావు తెలిపారు. కాకినాడలోని జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం(జెఎన్‌టియు) ఆవరణలో ఆదివారం సెట్ కోడ్‌ను విడుదల చేశారు. అమలాపురం ఎంపీ పండుల రవీంద్రబాబు, కాకినాడ సిటీ, రూరల్ ఎంఎల్‌ఎలు వనమాడి వెంకటేశ్వరరావు, పిల్లి అనంతలక్ష్మి, జెఎన్‌టియుకె అధికారులు పాల్గొన్నారు. ఈనెల 25న ప్రాథమిక కీని ఎపి ఎంసెట్ వెబ్‌సైట్‌లో పొందుపరుస్తారు. అలాగే విద్యార్థులు తమ ప్రశ్నాపత్రం కీతో సరిపోల్చుకునేలా ఆన్‌లైన్ జవాబుపత్రాన్ని విద్యార్థి ఈమెయిల్‌కు పంపించడంతోపాటు వెబ్‌సైట్‌లో కూడా పొందుపరుస్తారు. ప్రాథమిక కీలో అభ్యంతరాలను ఈనెల 27వ తేదీ సాయంత్రం 5 గంటల వరకూ స్వీకరిస్తారు.